# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
30 మార్చి
2026


# చిత్తశుద్ధి ఉంటే మార్పే మార్గం

### నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌కు కొత్త హంగులు,నిధుల కోసం ఎదురు చూడని ఎస్ఐ గోవర్ధన్





**నల్లబెల్లి, మార్చి 29 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రభుత్వ కార్యాలయాలంటే నిర్లక్ష్య వాతావరణం, అస్తవ్యస్తంగా ఉన్న పరిసరాలు అనే అభిప్రాయం సామాన్యంగా కనిపిస్తుంది. పోలీస్ స్టేషన్ అనగానే భయం,అపనమ్మకం సహజంగా ఉంటాయి. అయితే నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఈ అభిప్రాయాలకు భిన్నంగా మారింది.ఎస్ఐ వి. గోవర్ధన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్టేషన్ రూపురేఖలు



పూర్తిగా మారాయి. ఒక అధికారి చిత్తశుద్ధితో పనిచేస్తే వ్యవస్థలో ఎంతటి మార్పులు తీసుకురావచ్చో ఆయన తన చర్యలతో స్పష్టం చేస్తున్నారు. నిధులు లేకపోయినా అభివృద్ధి చాలామంది అధికారులు ప్రభుత్వ నిధులు మంజూరైతేనే పనులు చేపడతామని భావించే సమయంలో, గోవర్ధన్ మాత్రం భిన్నంగా ఆలోచించారు. మనం పని చేసే స్థలం దేవాలయం అనే నమ్మకంతో, అందుబాటులో ఉన్న వనరులతోనే అభివృద్ధి పనులను ప్రారంభించారు. నిధుల కొరతను సాకుగా చూపకుండా, తన పరిధిలో సాధ్యమైన మార్పులను తీసుకురావడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. బురద నుంచి సౌకర్యాల దిశగా గతంలో వర్షాకాలంలో స్టేషన్ ప్రాంగణం బురదతో నిండిపోయి, అక్కడికి వెళ్లడమే కష్టంగా ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారింది. స్టేషన్ చుట్టూ సీసీ రోడ్లు నిర్మించడంతో వాహనాల రాకపోకలు సులభమయ్యాయి. ఇది కేవలం సౌకర్యం మాత్రమే కాకుండా, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల అనుభవాన్ని మెరుగుపరిచే కీలక మార్పుగా నిలిచింది.పచ్చదనం -- పరిశుభ్రతకు ప్రాధాన్యం స్టేషన్ పరిసరాల్లో వివిధ రకాల మొక్కలను నాటించి, పచ్చదనాన్ని పెంచారు. వాటిని క్రమపద్ధతిలో సంరక్షిస్తూ, స్టేషన్‌ను ఒక చిన్న పార్క్‌లా తీర్చిదిద్దారు. పాత భవనానికి కొత్త రంగులు అద్దడం, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వంటి చర్యలతో స్టేషన్‌లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరికీ సానుకూల అనుభూతి కలిగేలా చేశారు.భయం తగ్గించి భరోసా పెంపు పోలీస్ స్టేషన్ వాతావరణం స్నేహపూర్వకంగా ఉంటే బాధితులు తమసమస్యలను ర్భయంగాతెలియజేయగలుగుతారు. ఈ దిశగా గోవర్ధన్ చేసిన మార్పులు ప్రజలు.. పోలీసుల మధ్య ఉన్న దూరాన్నితగ్గిస్తున్నాయి. స్టేషన్‌కు వచ్చే వారిలో భయం తగ్గి, పోలీసులపై నమ్మకం పెరుగుతోంది.మోడల్ స్టేషన్‌గా నిలిచిన నల్లబెల్లి సిఐ సాయి రమణ పర్యవేక్షణలో జరిగిన ఈ మార్పులతో నల్లబెల్లి పోలీస్ స్టేషన్ జిల్లాలోనే మోడల్ స్టేషన్‌గా నిలిచింది. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు సామాజిక బాధ్యతను చాటుతున్న గోవర్ధన్ పనితీరుపై ఉన్నతాధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆదర్శంగా నిలిచిన చొరవ నిధులు లేకపోయినా చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి సాధ్యమేనని గోవర్ధన్ నిరూపించారు. ఆయన సేవా దృక్పథం ఇతర అధికారులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

## కనీస విద్యను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష్యం..!


### రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్..!



**పాలేరు మార్చి 29( నినాదం) :** చదువు మధ్యలో మానేసిన వారికి కనీస విద్య ను నేర్పించటమే అమ్మకు అక్షరమాల లక్ష్యమని రాష్ట్ర వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం, ఆచార్లగూడెం, గువ్వలగూడెం తదితర గ్రామాలలో ఆదివారం జరిగిన ఉల్లాస్ 2026 అభ్యాసకుల పరీక్ష సెంటర్ల ను ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన,మాట్లాడారు...ఖమ్మం జిల్లాలో 20 మండలాలలో 29, 922 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాలలో 19,194 మంది అభ్యాసకులు ఉన్నట్లు తెలిపారు. వీరికి నిర్వహించిన పరీక్షలు। విజయవంతమైయ్యాయని పేర్కొన్నారు. 15 ఏళ్ల నుంచి 45 ఏళ్ల లోపు వారు చదువును మధ్యలో మానేసిన వారికి కనీస విద్య ను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమం ను రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓపెన్ స్కూల్ సోసైటీ కో-ఆర్డినేటర్ మంగపతి, నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల ఐకేపీ కో-ఆర్డినేటర్ సురేందర్, కోలేటి సుజాత,ఆయా పంచాయతీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి..

### బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు..!



**పాలేరు మార్చి 29( నినాదం) :** భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కును దళిత క్రైస్తవుల కు వర్తింపజేయడంలో జరుగుతున్న చారిత్రక అన్యాయంపై, సుప్రీంకోర్టు తీర్పుపై పార్లమెంట్లో చర్చ జరగాలని బీఎస్పీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు డిమాండ్ చేశారు. నేలకొండపల్లి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేవలం మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, ఆర్థిక వెసులుబాటు తనం తొలగిపోవన్నారు , దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా కేవలం హిందూ దళితులకు మాత్రమే ఎస్సీ హోదాను పరిమితం చేశారని, ఆ తర్వాత 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు వర్తింపజేశారన్నారు. ప్రభుత్వం క్రైస్తవ దళితులను విస్మరించడం ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 15 (వివక్ష రహితం)లను ఉల్లంఘించడమేనన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం ఒక వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కు ఉందని, అతనికి రాజ్యాంగపరంగా అందాల్సిన సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. జీఓ ఎంఎస్ నం:341 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో దళిత క్రైస్తవులను 'బిసి-సి' వర్గంగా గుర్తించారని, అయితే వీరికి అందుతున్న 1 శాతం రిజర్వేషన్ వారి జనాభా ప్రాతిపదికన ఏమాత్రం సరిపోదని, వీరికి పూర్తిస్థాయి ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందని బాబురావు గుర్తు చేశారు. జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలో దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవుల పరిస్థితి ఇతర ఎస్సీల కంటే హీనంగా ఉందని, మతంతో సంబంధం లేకుండా వారికి ఎస్సీ హోదా ఇవ్వాలని సిఫార్సు చేశారన్నారు. "ఎవరైనా వేరే మతంలోకి మారినప్పటికీ పుట్టకతో వచ్చే కులం మారబోదని పెళ్లయ్యాక కూడా అది అలాగే ఉంటుందని 13, ఫిబ్రవరి 2026 న అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చిందనే విషయాన్ని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కారం కోరకు చర్యలు..!



**పాలేరు మార్చి 29( నినాదం) :** స్థానిక మేజర్ పంచాయతీ లోని ఎస్సీ, బీసీ కాలనీ లో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు నేలకొండపల్లి మేజర్ పంచాయతీ 13 వ వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాలనీ లో ఆదివారం నూతనంగా విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో నూతనంగా విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, బీసీ కాలనీ లో ఏళ్ల తరబడి విద్యుత్ సమస్య ను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కాలనీ ప్రజలకు విద్యుత్ వెలుగులు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతి నిధులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు పంచాయతీ వార్డు సభ్యులు మన్నె సుప్రజా, కాలనీ యూత్ సభ్యులు మన్నె నరేష్, కాసాని సంధీఫ్, చింతమల్ల వెంకటేష్, కె,రమేష్, మహేష్, కొడిరెక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో పరిశుభ్రతలేని మాంసం విక్రయాలు..!

**పాలేరు మార్చి 29( నినాదం) :** ఈ రోజులలో ముక్క లేనిదే ముద్ద దిగని మాంసం ప్రియులు.కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి,మాంసం కొనేముందు రంగు వాసన గమనించాలి. తాజా మాంసం లేత ఎరుపు రంగులో ఉంటది.

**మూర్తిగా ఉన్న దుకాణాలు నివారించాలి.**

లైసెన్స్, దుకాణదారుడు కి గ్రామపంచాయతీ మున్సిపల్ // వెటర్నరీ లైసెన్స్ ఉందో లేదో తనిఖీ చేసుకోవడం మంచిది. మాంసం విక్రయదారులు తప్పనిసరిగా ఆరోగ్యకరమైన జంతువులను, పరిశుభ్రమైన





వాతావరణంలో విక్రయించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కిలో మాంసం ధర అధికముగా రూ.900ల వరకు విక్రయిస్తున్నారు. తూనికాలలో భారీ దోపిడీ కిలో మాంసం తీసుకుంటే 200. గ్రాముల బోన్స్ రావాలి అలాగాకుండా కిలో మాంసానికి 400 గ్రాముల బోన్స్ వస్తున్నాయని అలాగే అనారోగ్యంతో ఉన్న గొర్రెలు, మేకలను కటికలు వారి దగ్గర అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. షాపులలో కటింగ్ శాల లేకపోవడంతో ఇంటి వద్దనే అపరిశుభ్ర వాతావరణంలో వాటిని వధించి మార్కెట్కు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఆడ గొర్రెల మాంసాన్ని పొట్టేలుగా నమ్మించి అమ్ముతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎలాంటి మాంసం అమ్ముతున్నారో ప్రజలకు తెలియడం లేదు. పశు వైద్యాధికారి ధ్రువీకరణ చేశాకే ఆరోగ్యంగా ఉన్న గొర్రెలు, మేకలను కటింగ్ శాలలో కోయాలి. కానీ కటింగ్ శాల లేకపోవడంతో కటికలు తమ ఇష్టమైన ప్రదేశాల్లో మూగజీవాలను కోసి ఇష్టానుసారంగా విక్రయిస్తున్నారు. వెటర్నరీ అధికారులు, మున్సిపల్ గ్రామపంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపంతో అపరిశుభ్రమైన మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. ఇది ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి. ప్రజల ఆరోగ్యం పై దృష్టి పెట్టె బాధ్యత అధికారులపై ఉన్నది అంటున్నారు గ్రామ ప్రజలు.

## ఎమ్మార్పీఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకుపంగా కాశయ్య



**మిర్యాలగూడ మార్చి 29( నినాదం) :** తెలంగాణ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశయ్య మాదిగ కోరారు మిర్యాలగూడ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో దళితులకు అంబేద్కర్ అభయాసం కింద 12 లక్షల రూపాయలు మరియు ప్రభుత్వ భూమి సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలిచ్చే అమ్ముకునే హక్కు కల్పిస్తామని ఎస్సీ కార్పొరేషన్ తగినన్ని నిధులు విడుదల కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆమె ఇచ్చిన హామీలను నెరవేర్చాలేనందున మార్చి 30న రాష్ట్ర రాజధానిలో నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది తక్షణమే ఎస్సీ కార్పొరేషన్కు 15 వేల కోట్ల నిధులు కేటాయించాలని ప్రతి దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు

## సేవాభావానికి స్వర్గరథం సాక్ష్యం

### లెంకలపల్లికి ఎద్దు రాజయ్య కుటుంబం బహుమతి

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి అందజేత

### గ్రామస్థుల ప్రశంసలు వెల్లువ

**నల్లబెల్లి,మార్చి 29 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామాభివృద్ధికి వ్యక్తిగతంగా తోడ్పడుతూ సేవా దృక్పథాన్ని చాటే అరుదైన సంఘటన లెంకలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎద్దు రాజయ్య తన కీర్తిశేషులైన తల్లిదండ్రులు ఎద్దు పోచమ్మ, కనకయ్యల జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి స్వర్గరథాన్ని,బహూకరించారుగ్రామస్థుల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం స్వర్గరథాన్ని అధికారికంగా గ్రామానికి అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడమే కాకుండా, సేవాభావానికి ప్రతీకగా నిలిచింది.సేవా దృక్పథానికి ప్రతీక,సమాజానికి తిరిగి ఇవ్వాలనే సంకల్పంతో ఎద్దు రాజయ్య కుటుంబం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషంగా నిలిచింది. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి



ఉపయోగపడే విధంగా స్వర్గరథాన్ని అందించడం ద్వారా వారి కుటుంబం సేవా దృక్పథాన్ని చాటింది.గ్రామస్థుల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చేందుకు ముందుకు రావడం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు.

**ప్రజాప్రతినిధుల ప్రశంసలు**

సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి రవీందర్, ఉప సర్పంచ్ కొలిపాక రఘుపతి మాట్లాడుతూ, ఎద్దు రాజయ్య కుటుంబం చేసిన ఈ సేవ గ్రామానికి ఆదర్శమని కొనియాడారు. గ్రామాభివృద్ధికి వ్యక్తిగతంగా సహకరించడం అభినందనీయమని తెలిపారు.వారి సేవాభావానికి లెంకలపల్లి గ్రామం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. పలువురు ప్రముఖుల ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఈరబోయిన రమేష్, కందికొండ కృష్ణ, మామిళ్లపల్లి రాజు, నాన్నబోయిన స్వామి, గాదం రమేష్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపెల్లి అశోక్, మాజీ ఉప సర్పంచ్ కోమాండ్ల సుధాకర్, మాజీ వార్డు సభ్యులు మామిళ్ల ఓదెల్, మామిళ్ల ఐలయ్య, ముసుకు కుమారస్వామి, కొత్తపల్లి రమేష్, విష్ణు, తరుణ్, ఉపాస చందర్, గద్దమీద మొగిలి, అనుముల రాజు తదితరులు హాజరయ్యారు.స్ఫూర్తిదాయకంగా నిలిచిన చొరవ వ్యక్తిగతంగా గ్రామానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇచ్చిన ఎద్దు రాజయ్య కుటుంబం చర్య స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాభివృద్ధికిదోహదపడటమే కాకుండా, సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

## ఘనంగా మలహార్ మండల్ టిప్పర్ అసోసియేషన్ ఎన్నికలు

### అధ్యక్షులు లకావత్ సవేందర్



**మల్హార్,మార్చి 29 (నినాదం):** మలహార్ మండలంలో ఈరోజు టిప్పర్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడినాయి. సంఘ సభ్యులంతా పెద్ద సంఖ్యలో హాజరై ప్రజాస్వామ్య పద్ధతిలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగింది.ఎన్నికైన నూతన బాడి వివరాలు ఇలా ఉన్నాయి.అధ్యక్షులు: లకావత్ సవేందర్,ఉపాధ్యక్షులు:శనిగరం రమేష్, సెక్రటరీ: అజిమిరా రవి నాయక్,జాయింట్ సెక్రటరీ: అవిరినేని రమేష్ రావు,క్యాషియర్: శనిగరం బాపు,గౌరవ అధ్యక్షులు (ఎం.) తజొద్దీన్,అవిరినేని పురుషోత్తం రావు,ఎల్లా స్వామి,వేముల రాజమల్లు, ముఖ్య సలహాదారులు:అయిత సంపత్ రెడ్డి, పోటు రమేష్,ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ, టిప్పర్ యజమానులు మరియు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సంఘ ఐక్యతను కాపాడుతూ సభ్యుల హక్కుల కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిప్పర్ యజమానులు, డ్రైవర్లు మరియు సంఘ సభ్యులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. కొత్త బాడి నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మామిండ్ల వీరయ్యపల్లి జీపీలో ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనులు


### వర్షాకాల ఇబ్బందుల నివారణకు ముందడుగు: గ్రామస్తుల్లో ఆనందం

**నల్లబెల్లి, మార్చి 29 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లోని మామిండ్ల వీరయ్యపల్లిగ్రామపంచాయతీలో అభివృద్ధి దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈజీఎస్ (ఉపాధి హామీ పథకం) నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు నాంది పలికారు. వర్షాకాలంలో బురదతో రోడ్లు దుర్గమంగా మారి, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగేది. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు నిత్యజీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ప్రజల సమస్యలను గుర్తించి, ఈజీఎస్ నిధులను వినియోగిస్తూ సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం విశేషంగా నిలిచింది.ప్రజలకు ఉపశమనం,సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రాకపోకలు,సులభతరమవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాలంలో బురద సమస్య



తగ్గిపోవడంతో పాటు, వాహనాల సంచారం కూడా సాఫీగా సాగుతుందని ఆశిస్తున్నారు. రోజువారీ పనులకు వెళ్లే కార్మికులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. గ్రామపంచాయతీ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి తమ ప్రాధాన్యత అని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈజీఎస్ నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.సీసీ రోడ్ల పనుల ప్రారంభంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని కోరుతున్నారు.మౌలిక సదుపాయాలకు ఈ పనులతో గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు లభించనుంది. రహదారులు మెరుగు పడటంతో పాటు గ్రామం శుభ్రంగా, సక్రమంగా కనిపించేలా మారనుంది. దీని ద్వారా గ్రామ జీవన ప్రమాణాలు మెరుగుపడతా యని భావిస్తున్నారుఈ కార్యక్రమంలో మామిండ్ల వీరయ్యపల్లి సర్పంచ్, ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు కుమారస్వామి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకి అక్షరమాల



**మహాదేవపూర్ మార్చి 29, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారంలో అమ్మకి అక్షరమాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 265 మంది మహిళా సంఘాల సభ్యులు ఉండగా 90 మంది హాజరై 70 మంది వయోజనులు వ్రాత పరీక్ష రాశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నీర్ల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అక్షరాస్యత సాధించాలని ఇలాంటి కార్యక్రమాలతో వయోజనులంతా అక్షరాస్యులు అవుతారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిషవేణి సమ్మయ్య, వివో ఏ సావిత్రి, కారోబార్ రవీందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 29
మార్చి 2026


## అపరమేధావి,గుగ్గిళ్ళ దివ్యమూర్తికి కరీంనగర్ ఫిలీం భవన్లో భారత స్ఫూర్తి కిరీటి గౌరవ పురస్కారం..!



**పాలేరు మార్చి 29( నినాదం):**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి,గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఆదివారం నాడు కరీంనగర్లో గల ఫిలిం భవన్ లో భారత స్ఫూర్తి కిరీటి గౌరవ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని గుగ్గిళ్ళ దివ్యమూర్తి ప్రముఖ వ్యక్తి వంగాల శాంతి కృష్ణ ఆచార్య మరియు ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నంద చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. దివ్యమూర్తి ప్రతిభ మరియు సేవ చూసి సామాజిక రంగంలో ఈ యొక్క అవార్డు ఇస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం గుగ్గిళ్ళ దివ్యమూర్తిని ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని మరియు సన్మానం జరగడం కూడా సంతోషంగా ఉందని దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 70 అవార్డులు వచ్చాయని, 128 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలోని రాజ్ కుమార్, బూట్ల రాజ మల్లయ్య, వైరాగ్యం ప్రభాకర్, సంఘ శ్రీధర్, సహజ నటిని గుంటుక రాధిక, కాసుగుల మోహన్ రావు, నాగుల సత్యం గౌడ్, వేముల తిరుపతిరెడ్డి, దుడ్డెల ప్రశాంత్, అద్దంకి నాగరాజు, తొవిటి సదానంద చారి, కాసులు కిరణ్ కుమార్, పూర్ణచంద్రచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ కమిటీ ఎన్నిక





**కాగజ్ నగర్. మర్చి 29(నినాదం):**
అయ్యప్ప స్వామి ఆలయం కాగజ్ నగర్ నందు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం కాగజ్ నగర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కోనేరు కృష్ణ రావు అధ్యక్షునిగా పోతురాజుల రమేష్ ప్రధాన కార్యదర్శిగా ఎనగంటి బిక్షపతి కోశాధికారిగా పిరిసింగుల శంకరయ్యఉపాధ్యక్షులుగా కాట్రగడ్డ ప్రసాద్ కలవేని రమేష్సంయుక్త కార్యదర్శులుగా మోర్లే సత్యనారాయణ వేముల వెంకటేష్ ప్రచార కార్యదర్శులుగా నీలి సతీష్ రాచకొండ రవీందర్ బర్ల కిరణ్ కుమార్ సాంస్కృతిక విభాగం కార్యదర్శులుగా జయన్ నాయర్ ఈదులపల్లి జ్యోతిష్ సోనీ కురియాకోష్ కాటింగుల కృష్ణ ప్రసాద్ శంకర్ లింగం డోకే రవీందర్ ముఖ్య సలహాదారులు నీకూరె నాగేందర్ శ్రీరామోజు శ్రీనివాస చారి జయ నాయర్ మలిశెట్టి మధుకర్ తులసి నగేష్ కార్యవర్గ సభ్యులు. గన్నవరం శ్రీనివాస్ శ్రావణ్ శ్రీనివాస్ రైల్వే భాస్కర్ పూల వెంకటేష్ ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

### అరుణాచల పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో

## అనుమానస్పద స్థితిలో మహిళ మృతి!



**పాలేరు మార్చి 29( నినాదం):**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో గల అరుణాచల పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో విషాదకర సంఘటన జరిగింది. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన పప్పుల కళ్యాణి (28) మిల్లులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు వరిపొట్టు కూలీ మీదపడి చనిపోవటంతో కుటుంబ సభ్యులు న్యాయం జరగాలంటూ ధర్నాకు దిగటంతో రాకపోకలకు అంతరాయం కలిగించారు. మాకు న్యాయం జరిగేంత వరకు ధర్నా విరిమించే ప్రసక్తి లేదంటూ కుటుంభ సభ్యుల ఆర్థనాధాలు మిన్నంటాయి. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిల్లు యజమాన్యం నిబంధనలు పాటించకపోవటమే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలియపరుస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## అగ్ని వీర్‌లో చేరి...
## దేశ రక్షణలో భాగస్వాములు కండి

**మహాదేవపూర్ మార్చి 29, (నినాదం):** భారత ఆర్మీ అగ్ని వీర్ లో చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్, పలిమెల ఎస్సైలు పవన్ కుమార్, రమేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. భారత సైన్యంలో 2027 సంవత్సరానికి గాను రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ విడుదలైందని ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ ద్వారా ఏప్రిల్ 1 2026 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపినట్లు వారు వివరించారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్ పూర్తిగా చదవాలని అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు ఉంటాయని వారు తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి 17 1/2 సంవత్సరాల నుండి 22 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు అప్లై చేసుకోవచ్చని,ప్రాంతాన్ని బట్టి నిర్దేశిత ప్రమాణాలు వర్తిస్తాయని చాతి కొలత కనీసం 77సెంటీమీటర్ల విస్తీర్ణతతో 82 సెంటీమీటర్ల వరకు ఉండాలని ఈ అవకాశాన్నిఅర్హత కలిగిన యువత అప్లై చేసుకొని భారత దేశ రక్షణలో భాగస్వామ్యులు కావాలని జిల్లా ఎస్పీ తోపాటు మహాదేవపూర్, పలిమేల పోలీసులు కోరారు.

# రామగుండంలో కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం

**గోదావరిఖని మార్చి 29 (నినాదం):**
రామగుండం ప్రాంతంలో కరాటే విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమంగా విక్టరీ షోటోకన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బెల్టుల ప్రదానోత్సవం నిర్వహించారు. రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని ప్రాంతాలకు చెందిన సుమారు 160 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉదయం నుంచే నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. క్రమశిక్షణ, సాధన, నైపుణ్యాలను పరిశీలించి అర్హత సాధించిన విద్యార్థులకు తగిన స్థాయి బెల్టులను నిర్ణయించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి బెల్టులు, ధృవపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా విక్టరీ షోటోకన్ కరాటే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ముఖ్య పరీక్షాధికారి రంగు మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ, కరాటే ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం కూడా పెరుగుతుందని తెలిపారు. చిన్నారులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీఎస్‌కేఏఐ అధ్యక్షుడు కోమాకుల సదాశివుడు, టి ఎస్ కె డి ఏ రాష్ట్ర కార్యదర్శి మల్యాల



రామస్వామి, 30వ డివిజన్ కార్పొరేటర్ అసిఫ్ పాషా, 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపల్లి విజయ మల్లేష్, 32వ డివిజన్ కార్పొరేటర్ మమతా కుమారస్వామి హాజరై విద్యార్థులను అభినందించారు.అలాగే ఎన్టీపీసీ పోలీసు ఉపాధికారి ఉదయ్, ప్రత్యేక శాఖ ఉపాధికారి రామకృష్ణ,



వైద్యులు గోపికాంత్, నిర్మాణ రంగానికి చెందిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కరాటే గురువులు ఒడ్డేపల్లి సురేష్, బోయపోతు రాము, ముక్కెర చంద్రశేఖర్, చెట్టి రమేష్, ఓర్సు లక్ష్మణ్, ఒడ్డేపల్లి నవీనా కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## ప్రతి మహిళకు చదువు ముఖ్యం





**-సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్**
**-నిరక్షరాస్యత లేని గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం సర్పంచ్**

**సుల్తానాబాద్, మార్చి 29(నినాదం):**
ప్రతి మహిళకు చదువు ఎంతో ముఖ్యమని ఐత రాజ్ పల్లి దీకొండ భూమేశ్ కుమార్ అన్నారు. ఆ దివారం సుల్తానాబాద్ మండలం ఐత రాజు పల్లి గ్రామంలో అక్షర వికాసం ఉల్లాస్ కార్యక్రమం లో భాగంగా మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ హాజరైనారు .ప్రతిమహిళకు చదువు అన్నది ముఖ్యం కావున చదువు రా ని వారు 10 మందికి ఒకరికనీ విధ్యా వాలం టరీ ద్వారా చదువు చెప్పడం జరుగుతుంది అన్నా రు.ముఖ్యంగా మనగ్రామంలో అందరూ అక్ష రాభ్యాసం నేర్చుకొని పూర్తిగా నిరక్షరాస్యత లే కుండా అక్షరాభ్యాసం గ్రామంగా తీర్చిదిద్దేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పా రు. ప్లాస్టిక్ నివారణకు అందరు సహరించాలి అని కోరారు .శ్రీ రామనవమి రోజున రామాలయం కమిటీ, పాలకవర్గం ద్వారా 600 ప్లేట్లు 100 గ్లా సులు దాత గుజ్జుల అర్చన - శ్రీనివాస్ రెడ్డి తో స్టీల్ ప్లేట్లు తీసుకొచ్చామన్నారు. ఇట్టి స్టీల్ బ్యాం కును మన ప్రభుత్వ విప్ విజయ రామారావు ప్రారంభించారు. అన్నవితరణ కార్యక్రమం స్టీల్ ప్లేట్లతోనే భక్తులందరూ భోజనం చేశారు ప్రతి ఒక్కరు పరిసరాలను పరి శు భ్రంగా ఉంచుకోవా లిన్నారు ఇట్టి కార్యక్రమనికి మన గ్రామం పూర్తిగా ప్లాస్టిక్ నిషే దిత గ్రామంగా తీర్చి దిద్దాలినీ స ర్పంచ్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, సి. సి జ్యోతి, సి ఎ లు నవ్య, రజిని అంగన్వాడీ టీచర్ శ్రీలత వార్డ్ మెంబర్ నవతాదేవి , వివోలు సంఘ సబ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ర్యాలీ వాల్ పోస్టర్‌ల విడుదల

**కాగజ్ నగర్. మర్చి 29(నినాదం ):**
విశ్వ జ్ఞాని, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ లను ఈ రోజు కాగజ్ నగర్ లోని మీరాతాయి అంబేద్కర్ దీక్ష భూమియందు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కులాలకు మతాలకు అతీతంగా కాగజ్నగర్ డివిజన్ లో ఉన్న అన్ని గ్రామాల ప్రజలందరూ అధిక సంఖ్యలో అంబేద్కర్ జయంతి ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఏ ఒక్క కులానికో ఒక వర్గానికో సంబంధించిన వ్యక్తి కాదు తను ఈ దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం పాటుపడిన వ్యక్తి అని ఉత్సవ కమిటీ సభ్యులు ఆయన సేవలను కొనియాడారు. ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న ఆ మహనీయుని జయంతి వేడుకలకు కని విని ఎరుగని రీతిలో సబ్బండ వర్గాల ప్రజలు



పాల్గొని భారత జాతి ఐక్యతను చాటుకుందామని అన్నారు

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు






**కోహెడ, మార్చి 29 (నినాదం) :**
మండల కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరంలో మట్టల ఆదివారం వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి విశ్వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వాసులు తాటి ఆకులు చేతబట్టి కీర్తనలు పాడుతూ ఊరేగింపుగా ప్రార్థన మందిరానికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు, స్తోత్ర గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పాస్టర్ మత్తయి మాట్లాడుతూ, గుడ్ ఫ్రైడేకు ఐదు రోజుల ముందు వచ్చే మట్టల ఆదివారం క్రైస్తవులకు అత్యంత ప్రాముఖ్యమైనదని తెలిపారు. యేసుక్రీస్తు యెరూషలేములో విజయం గల ప్రవేశాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకను నిర్వహిస్తామని పేర్కొన్నారు. వినయం, ప్రేమ, సేవ భావాలను జీవితంలో ఆచరించాలని విశ్వాసులకు పిలుపునిచ్చారు. పాస్టర్ ఇస్సాక్ విశ్వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రియమైన దేవుని సంఘమా, ఆనాడు ప్రజలు యెరూషలేము వీధుల్లోకి యేసయ్యను ఆహ్వానించారు. ఈ రోజు ఆయన మన హృదయమనే యెరూషలేములోకి రావాలని ఆశపడుతున్నాడు. ఖర్జూరపు మట్టలు పట్టుకుని ఊరేగింపులో పాల్గొనడం మాత్రమే కాదు, మన హృదయాలను ఆయనకు సింహాసనంగా మార్చాలి. దేవుని చిత్తానికి మన జీవితాలను సమర్పించుకుందాం. దీన మనస్సుతో ఆయనను వెంబడిద్దాం.ఈ కార్యక్రమంలో పిల్లలు, యువత ప్రత్యేక గీతాలు ఆలపించగా, సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరగా విశ్వాసులకు ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమం ముగిసింది.

## ఐఎన్‌టియుసి సదస్సును విజయవంతం చేయండి

**చింతపల్లి, మార్చి 29 ( నినాదం):**
దేవరకొండ పట్టణంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఏప్రిల్ 4వ తేదీన జరగనున్న ఐ ఎన్ టి యు సి . సదస్సును జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ దుగ్గి వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షుడు పొట్టి పాక మురళీకృష్ణ, నారోజు సైదాచారి ,దూదిమెట్ల యాదగిరి లు పిలుపునిచ్చారు. మండలంలోని ఐ ఎన్ టి యు సి కార్యకర్తలు విధిగా హాజరుకావాలని నాగభూషణం కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగోని మహేష్ గౌడ్, కొండ్రెడ్డి మల్లేష్, గార్లపాటి వెంకటయ్య, కోనేటి



బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి
## అండగా ప్రజాప్రతినిధులు



**నల్లబెల్లి,మార్చి 29 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు,మండల కేంద్రానికి చెందిన పున్నం ప్రశాంత్ నానమ్మ పున్నం పెద్ద కొమరమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. ఆ కుటుంబానికి ఆర్థికంగా కొంత ఉపశమనం కలిగించేందుకు మెడిపెల్లి రాజుగౌడ్ గారు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సహాయం కుటుంబానికి తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించడమే కాకుండా, స్థానిక నాయకుల మానవత్వాన్ని,ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, నాగవెల్లి శ్రీనివాస్, మొహమ్మద్ సద్దాం, ముష్క భరత్, మాటూరి హరీష్, వైనాల మధు తదితర యువ నాయకులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు నాయకుల ఈ చర్యను అభినందిస్తూ, ఇలాంటి సందర్భాల్లో ముందుకు రావడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

### ఖానాపూర్ ఒకటవ వార్డులో
## తాగునీటి గోస తీర్చిన కౌన్సిలర్

**అమరచింత, మార్చి 29, (నినాదం):**
ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కానాపురం ఒకటో వార్డులో 25 సంవత్సరాల నుండి కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి ఘోషను కౌన్సిలర్ కోట్ల తిరుపతి ఆదివారం తీర్చారు. 1వ వార్డు లో 25 సంవత్సరాల నుంచి గత పాలకులు కొత్తగా పైప్ లైన్ వేయలేదు. స్పందించి వెంటనే కొత్తగా పైప్ లైన్ మంచినీటి కోసం జెసిబి తో పైప్ లైన్ వేశారు. కాలనీలో తాగునీటి ఘోషను తీర్చడంతో కాలనీవాసులు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి లక్ష్మన్న,భగవంతు ఆత్మకూరు కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏవైసీ సెక్రెటరీ గడ్డం శ్రీకాంత్,కోట్ల ఆంజనేయులు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు అన్నదానం



**మల్లూర్, మార్చి 29 (నినాదం):**
తాడిచర్ల గ్రామంలోని పెద్దమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం భక్తి పరవశంలో హనుమాన్ భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఐదవ వార్డు సభ్యుడు తిర్రి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది.ఉదయం నుంచే భక్తులు గుడికి చేరుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వామికి నైవేద్యం సమర్పించి, భక్తులకు అన్నదానం ప్రారంభించారు. హనుమాన్ భక్తులు పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించరు గుడి పరిసరాలు భక్తులతో నిండిపోయాయి.ఈ సందర్భంగా తిర్రి అశోక్ గౌడ్ మాట్లాడుతూ, “మన సంస్కృతిలో అన్నదానం మహాదానం అని భావిస్తారు. హనుమాన్ స్వామి కృపతో భక్తులకు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాను” అని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ యువత, మహిళలు, పెద్దలు స్వచ్ఛందంగా సేవలు అందించారు. భక్తులకు క్రమబద్ధంగా భోజనం అందించడంతో పాటు తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు సక్రమంగా చేశారు. ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నల్లబెల్లి, మార్చి 29 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండాపూర్, మూడు చెక్కలపల్లి 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు (సోమవారం) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో అవసరమైన మరమ్మత్తుల పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని సంబంధిత శాఖ ఏఈ మధుకర్ తెలిపారు. ఈ సమయంలో విద్యుత్ లైన్లపై మరమ్మత్తులు, సాంకేతిక పనులు నిర్వహించనున్నట్లు చెప్పారు.